
www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 9 జనవరి 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి :ఎస్ఎఫ్ఐ



ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం దారుణమని, గతంలో ఉన్న వి.ఆర్ డిగ్రీ కళాశాలను ప్రభుత్వం తన సొంత లాభం కోసం మూసివేయడం దుర్మార్గమని, జిల్లా అధికారులు వెంటనే స్పందించి నగరంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. సోమవారం స్పందన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.శ్రీహర్ష మాట్లాడారు. గతంలో ఎస్ఎఫ్ఐ నాయకత్వం విఆర్ స్కూల్ కోసం ఉద్యమిస్తే విద్యార్థులు తగినంత స్థాయిలో లేరని అధికారులు చెప్పడం హేయమన్నారు. కళాశాలలో ఉన్న విద్యార్థులకు బలవంతంగా టీసీలు అందజేసి కళాశాల బయటకు పంపించి వేశారన్నారు. ప్రభుత్వం తిరిగి వి.ఆర్ విద్యా సంస్థలను కొనసాగించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వి.నరేంద్ర నగర కార్యదర్శి చరణ్ కమిటీ సభ్యులు పవన్ ఉన్నారు.

ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

14వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె - భారీ నిరసన ప్రదర్శన, ధర్నా



నెల్లూరులో..

నెల్లూరు :కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి విడనాడి సమస్యలకు పరిష్కారం చూపాలని పలువురు నేతలు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరింది. ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద బైటాయించి ధర్నా చేపట్టారు. జగన్ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, వాగ్దాఆలను అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులు నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ప్రసంగించారు. అంగన్‌శాడీలు, సర్వ శిక్ష అభియాన్ కార్మికులు, మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే కార్మికులు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పరిస్థితులను మార్చి మెరుగైన పరిస్థితులను కల్పిస్తానని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా బెదిరింపు ధోరణలు విడనాడి కార్మిక వర్గం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, సిఐటియు నగర,రూరల్ కార్యదర్శులు జి నాగేశ్వరరావు,కిన్నెర కుమార్, రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్, జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, పి సూర్యనారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, సుజాతమ్మ భాగ్యమ్మ, కొండమ్మ, అశోక్, ఆర్ఎం సునీల్, నాగేశ్వరరావు,ముని మోహన్ బాబు, బాలు, కష్ణ శ్రీనివాసులు, షబ్బీర్, మరియన్న, మ హేష్, బాలాజీ, లోకేష్, రమేష్,డేనియల్ ఉన్నారు.



కందుకూరులో మద్దతు తెలుపుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు : జీతాలు పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్నారు. సోమవారం కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. . రానున్నది టిడిపి ప్రభుత్వం అని, అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పిడికిటి రఘునాధరావు,నాయకులు కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, చుండూరి శీను, సవిడిపోయిన వెంకటకష్ణ, షేక్ సలాం, ఫిరోజ్, జియావుద్దీన్, షేక్ కరీముల్లా, షేక్ షరీఫ్, గుమ్మ శివ, మచ్చా మనోహర్, అత్తింటి శివకష్ణ ఉన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రకతి పర్యావరణ రక్షణకు భోగిమంటల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలని డిఎం అండ్ హెచ్ఓ డా.పెంచలయ్య అన్నారు. సోమవారం తన కార్యాలయంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ - శాంతి భోగి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాన్ని విడుదల చేశారు. సి.పి అండ్ పి.హెచ్.పి. డబ్ల్యూ.ఏ రాష్ట్ర నాయకులు అనుమల జయప్రకాష్, శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నంద్యాల మాలిని, ఎన్. ప్రసాద్, యు. రామదాసు, సి. వీరయ్య, ఎం. విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : కాకాణి



అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి కాకాణి

ప్రజాశక్తి -పొదలకూరు : రైతులు భూ యాజమాన్యం హక్కుల కోసం రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 'స్పందన'లో మంత్రి పాల్గొని ప్రజలు, రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 5, 600 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేశామన్నారు. ఇందుకు సంబంధించి అసైన్మెంట్ రివ్యూ కమిటీలో ఆమోదించిన మేరకు రైతులందరికీ సక్రమంగా పట్టాలు అందాయో, లేదో తెలుసుకోవడానికి అధికారులతో కలిసి గ్రీవెన్స్ డే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దాదాపుగా 90 శాతం పైగా భూ సమస్యలు కొలిక్కి వచ్చాయన్నారు. సాంకేతి కారణాలను అధిగమించి పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది లేకుండా ఎన్నికల కోడ్ వచ్చేనాటికి పెండింగ్ లో ఉన్న ప్రతి ఒక్క సమస్యకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో నగేష్ కుమారి, వీఆర్వోలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగులను బెదిరించడం సరికాదు

కొనసాగతున్న 'ఎస్ఎస్ఎ' ఉద్యోగుల సమ్మె



ప్రజాశక్తి-నెల్లూరు :సమస్యలు పరిష్కరించకుండా షోకాజ్ నోటీసులు అందజేసి బెదిరింపు చర్యలకు పాల్పడటం సరికాదని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి నాయకులు పేర్కొన్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె 20వ రోజుకు చేరింది. సోమవారం జిల్లా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 20 రోజుల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణమన్నారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసే రెగ్యులర్ చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నెల్లూరు :సమాజానికి క్యాలెండర్లు మార్గదర్శిగా ఉన్నాయని డిఎంహెచ్ఓ డా. యం.పెంచలయ్య అన్నారు. సోమవారం, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ ఎం పెంచలయ్య చేతుల మీదుగా క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ అనే క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ సమయము, తేదీలు, వారాలు, నెలలు ఇతర సిద్ధాంతాల సమాచారాన్ని క్యాలెండర్లు తెలియజేస్తున్నాయన్నారు. జిల్లా పీ.హెచ్.పీ నాయకులు అనుముల జయప్రకాష్, శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నంద్యాల మాలిని, యు. రామదాసు, సి. వీరయ్య, ఎన్. ప్రసాద్, యం. విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ 2024 సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య ఆవిష్కరించారు. సోమవారం డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఈ కార్యక్రమం చేపట్టారు. మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు బి.శ్రీనివాసరావు, కె.కనకరత్నం, డాక్టర్ ఎం.రమేష్, డాక్టర్ ప్రమోద్, కె.రమేష్, ఎన్‌జిఓ అసోసియేషన్ అధ్యక్షులు పెంచలరావు, కిషోర్‌కుమార్, రామకృష్ణ, కుమారిషైనీ, బాలాబాయ్ ఉన్నారు.

గార్డెన్లు ప్రారంభం



ప్రజాశక్తి-కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రూట్ గార్డెన్ , ఫ్లవర్ గార్డెన్ ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్. ఎం అంజి రెడ్డి ఈ గార్డెన్ లను ప్రారంభించారు. కళాశాలలో చేపట్టిన వివిధ హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడం కోసం కళాశాలతో మహారాష్ట్రకు చెందిన గ్రీన్ వియో సొల్యూషన్స్ అనే సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. కళాశాలకు వివిధ రకాల పండ్ల మొక్కలను బహూకరించారు. వైస్ ఛాన్సలర్ ఎం అంజి రెడ్డి కళాశాలను సందర్శించారు. ఈ కార్యక్రమాలను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, తమ కళాశాలకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ హరిత కళాశాలగా అవార్డు రావడానికి ఈ దాతల యొక్క సహకారం ఎంతో ఉందని, భవిష్యత్తులో కూడా ఈ హరిత క్యాంపస్ ను జాగ్రత్తగా కాపాడి కళాశాలకు మంచి పేరు తీసుకొస్తామని తెలియజేశారు. కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం డైరెక్టర్, ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ



లింగసముద్రం : ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందించాలనే ఉద్దేశ్యంతో పార్టీలకు సంభంధం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేసి పింఛన్లు మంజూరు చేసి పంపిణీ చేస్తున్నట్లు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఎంపిడిఓ యు.శేషుబాబు అధ్యక్షతన నూతన ఫించన్ల పంపిణీ జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారన్నారు. తొలుత ఆయన పంచాయితీలోని హరిజనపాలెంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఎంపిపి పెన్నా కృష్ణయ్య,తహశీల్దార్ టి.ప్రసాద్,ఎంపిడిఓ యు.శేషుబాబు,వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి,సర్పంచ్‌లు దామా సీతారామయ్య, డబ్బుగొట్టు మల్లిఖార్జున,ఎంపిటిసి సభ్యులు దగ్గు వెంకటేశ్వర్లు,వైసిపి నాయకులు మల్లెబోయిన వెంకటేశ్వర్లు, వట్టిగుంట వెంకటేశ్వర్లు, అల్లం రాజేష్, వంకాయపాటి వెంకటేశ్వర్లు,ముత్తినేని వెంకటేశ్వర్లు ఉన్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయండి

ప్రజాశక్తి-కందుకూరు : నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చొరవ చూపాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, తెలుగు యువత నాయకులు కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ని కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక సారి కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు సవిడబోయిన వెంకట కష్ణ, తెలుగు యువత జిల్లా కార్యదర్శి చుండూరి శ్రీను, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, టి ఎన్ ఎస్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ శతాక్షి పాల్గొన్నారు.

పరీక్ష రాయనివ్వ లేదు..



ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు కాళిదాసు వారి వీధిలో ఉన్న కోటారెడ్డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీలో తనను పరీక్షలు రాయకుండా యాజమాన్యం ఇబ్బందులకు గురిచేసిందని బెంగళూరు మల్లేశ్వరి అనే దళిత విద్యార్థి సోమవారం సబ్ కలెక్టర్ విద్యాధరి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తాను కళాశాలకు వెళుతున్నప్పటికీ హాజరు తగ్గిందని అందుకే హాల్ టికెట్ ఇవ్వలేదని అబద్ధం చెపుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధిక మొత్తంలో ఫీజులు అడుగుతూ హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కళాశాలలో అనేకసార్లు పరీక్ష రాయడానికి హాల్‌టికెట్ అడగగా ఇస్తానంటూ కాల యాపన చేశారు అన్నారు. కళాశాల యాజమాన్యం అడిగినంత ఫీజు కట్టలేదని కట్టిన ఫీజుకు రసీదు అడగడంతో కక్షతో వ్యవహరిస్తున్నారని మల్లేశ్వరి పేర్కొన్నారు. దళిత విద్యార్థి నైన తనను ఇబ్బందులకు గురి చేస్తూ పరీక్ష రాయకుండా చేసినందుకు కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌కి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటా నికి నివాళి అర్పించారు.సర్పంచ్ డేగ వెంకటేశ్వర్లు హెచ్ఎం ఉన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్షలు



నెల్లూరులో...

నెల్లూరు : అంగన్‌వాడీలకు ప్రస్తుత సిఎం చేసిన హామీలు అమలు చేసే వరకు దీక్షలు విరమించేంది లేదని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్మికుల సమ్మె 28వ రోజు కొనసాగింది. కలెక్టర్ ఆఫీస్ వద్ద సోమవారం మూడో రోజు అంగన్‌వాడీలు 24 గంటల రిలే దీక్షలు చేపట్టారు. రెండో రోజు దీక్షల్లో కూర్చున్న జి. పరిమళ, హమీదా, పద్మా, రాధా, భాగ్యలక్ష్మి, ఎస్‌కె షాహీనా, యు.సునీతా, సుప్రజా, గుల్జార్‌బేగం, హజరత్తబీలు తమ దీక్షలను విరమించారు. మూడో రోజు దీక్షలను అర్బన్ ప్రాజెక్టుకు చెందిన అంగన్‌వాడీలు కామాక్షి, రజనీ, మల్లెమ్మ, శైలమ్మ, రమీజా , రూరల్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు సంపూర్ణ, నాగభూషణమ్మ, రత్నమ్మ, ఆయాలు నాగలక్ష్మి, వెంకమ చేపట్టారు. వీరికి అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.సుజాతమ్మ, ఎస్‌కె రెహానాబేగం, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావులు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. రిలే దీక్షలకు ఎపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ రెడ్డి, ఆవాజ్ నాయకులు ఎస్‌కె రషీద్, ఐద్వా సంఘం నాయకులు షేక్ మస్తాన్‌బీ, కత్తి పద్మా, హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యాదర్శి కె.అజయ్‌కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు.

తోటపల్లిగూడూరు : ప్రభుత్వం ఎస్మా విధించినా భయపడేది లేదని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీల సమ్మె శనివారంతో 28వ రోజుకు చేరింది. మండలంలోని నరుకూరు సెంటర్లో సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె జరిగింది. యూనియన్ మండల కార్యదర్శి ఎస్.కె మస్తానమ్మ మాట్లాడారు. కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయం నుంచి నరుకూరు సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం జిఒ నెంబర్ - 2 ప్రతులను దగ్ధం చేశారు. జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, సిఐ టియు మండల గౌర వాధ్యక్షులు వేగూరు వెంకయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశు రామయ్య, గోపి, లక్ష్మయ్య, నారాయణ, నాయకులు భాగ్యమ్మ, అనిత, కవిత, అను, ముత్తుకూరు మండల నాయకులు సుజన, గీతాదేవి టిడిపి నరుకూరు ఎంపీటీసీ కొణతం రఘు బాబు మద్దతు తెలిపారు.

28వ రోజుకు చేరిన సమ్మె



ఉలవపాడులో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు జి వెంకటేశ్వర్లు



కందుకూరులో



తోటపల్లి గూడూరులో..

కందుకూరు :రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల మీద ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ కందుకూరులో అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని సమ్మె శిబిరం వద్ద నుండి పొట్టి శ్రీరాములు బొమ్మ మీదుగా గాంధీ విగ్రహం వరకుప్రదర్శన జరిగింది. అంబేద్కర్ బొమ్మ వద్ద సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులకు అంగన్‌వాడీలు సంపూర్ణ మద్దతు తెలిపారు. మున్సిపల్ కార్మిక నాయకులు రవణమ్మ ,నాగేశ్వరరావు, శేషమ్మ ,ఎద్దు కొండమ్మ మాట్లాడారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి రహమతున్నీసా మాట్లాడారు. అంగన్వాడి ప్రాజెక్టు కమిటీ నాయకులు ప్రభావతి , సరస్వతి , అనురాధ , రాధా ,కేశవ కుమారి ,సిఐటియు నాయకులు ఎస్ఏ గౌస్, ఎస్ పవన్ కుమార్, డిరామ్మూర్తి , మహిళా సంఘం నాయకులు ఎస్కే మల్లిక ,ఎం పద్మ పాల్గొన్నారు.

ఉలవపాడు :అంగన్‌వాడీల ఆందోళన 28వ రోజుకు చేరింది. ఉలవపాడులో అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు తమ యొక్క ఆందోళన తీవ్రతరం చేశారు. సెక్టార్ కార్యాలయం వద్ద జరుగుతున్న ఆందోళనుద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడం దారుణ మన్నారు. ఎ స్మా చట్టాన్ని వెంటనే ఉపసంహరిం చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడారు. ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇందిరావతి సెక్టార్ లీడర్లు సిహెచ్ పద్మజా, సిహెచ్ పద్మ, డి రమాదేవి, పి తిరుపతమ్మ, కత్తి బుజ్జమ్మ, ఎస్.కె అమీరున్నీసా, కే శైలజ, శ్రీదేవి, ప్రసన్న, ఏ జ్యోతి కుమారి, సిహెచ్ రమాదేవి బి మార్తమ్మ బండి శేషమ్మ లక్ష్మి, మనీషా తదితరులు పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ'



లింగసముద్రంలో..

లింగసముద్రం :రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని ఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు .సోమ వారం రాత్రి లింగసముద్రంలో లింగసముద్రం టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు, ప్రధానకార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, లింగసముద్రం గ్రామ టిడిపి అధ్యక్షులు గాలంకి ప్రసాద్, టిడిపి నాయకులు అర్ధాకుల వెంకటేశ్వర్లు (బాబు), జంపాల శివ,నీలం బ్రహ్మారెడ్డి,అడపా రంగయ్య,కిలారి రమణయ్య,అర్ధాకుల చిన సత్యం, బిమాల్యాద్రి,చిరుతోటి బాల కోటయ్య,గొల్లపల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు.



కందుకూరులో..

ప్రజాశక్తి - కందుకూరు : బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని 26వ వార్డు కేసరగుంట కాలనీలో సోమవారం నిర్వహించారు. తొలుత కాలనీ మహిళలు, యువత ఇంటూరి నాగేశ్వరావుకు ఘన స్వాగతం పలికారు. ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను వార్డు అధ్యక్షుడు అత్తంటి రత్తయ్య వార్డు నాయకులు చుండూరు శ్రీను, కల్లూరు వెంకటేశ్వర్లు ఉన్నం కొండలరావు ఉప్పుటూరు విష్ణు దామా రాంబాబు, పొన్నగంటి వెంకటరావు చవళం కేశవులు, గుర్రం రాంబాబు, గుర్రం కోటేశ్వరరావు, సిహెచ్ అశోక్, మర్రిపూడి మల్లికార్జున, శ్రీరామ్ మూర్తి, పాండురంగారావు, చిలకపాటి రాఘవ, మల్లవరపు సీత ఉన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి



ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులందరినీ ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు నగరంలోని విద్యుత్ భవన్ ఎదుట కాంట్రాక్టు కార్మికులు నిరసన, ధర్నా చేపట్టారు. సిఐటియు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరి బాబులు హాజరై మాట్లాడారు.. ప్రభుత్వం వారి శ్రమను దోపిడి చేస్తుందే తప్ప పర్మినెంట్ చేసే దిశగా ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోగుల మహేష్, బి.సుమన్‌లు మాట్లాడుతూ అర్హులైన ఫీల్డ్ అసిస్టెంట్లకు స్కిల్డ్ అవకాశం కల్పించాలన్నారు. యుఇఇయు నాయకులు హరినారాయణ, నాగయ్య కాంట్రాక్టు కార్మికుల నాయకులు ఆరీఫ్, నాయుడుపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ.సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు వసంత్, సునీల్, బాస్కర్, వెంకటేశ్వర్లు, నాగార్జున, మహేష్, నాగరాజు, అన్ని డివిజన్లకు చెందిన నాయకులు కార్మికులు పాల్నొన్నారు.

అరుదైన శస్త్ర చికిత్సలకు వేదిక 'మెడికవర్'



మాట్లాడుతున్న డాక్టర్ కౌశిక్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : తిరుపతికి చెందిన రమాదేవి ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ నగరంలోని మెడికవర్ హాస్పిటల్స్ కి చికిత్స కోసం వచ్చింది. ఆ వైద్యశాల కన్సల్టెంట్ క్లినికల్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి పరీక్షలు నిర్వహించి భాదితురాలి ఊపిరితిత్తులు బాగా దెబ్బతిన్న విషయాన్ని గుర్తించారు. ఆమెకు చికిత్స కష్టతరం అయినప్పటికీ డాక్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆధునిక చికిత్స పద్ధతులను అను సరించి వైద్యసేవలందించడంతో పూర్తి స్థాయిలో కోలుకొని సంతోషకరంగా జీవిస్తోంది. ఈ నేపథ్యంలో మెడికవర్ వైద్యశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి మాట్లడారు. రమాదేవి తనవద్దకు ఆయాసం ,దగ్గు, బరువుతగ్గడం, వంటి సమస్యలతో చికిత్సల నిమిత్తం మెడికవర్ వైద్యశాలకు వచ్చారన్నారు. వెంటనే పరీక్షలు నిర్వహించి చికిత్స చేశామన్నారు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందన్నారు. రమాదేవి ఆమె తల్లి మాట్లాడుతూ తమకు వైద్యంచేసి వ్యాధి నయం చేసిన డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి కి,ఆసుపత్రి సిబ్బందికి తమ కత్ణతలు తెలుపుతున్నామన్నారు.

నిందితులు అరెస్టు

కలువాయి : మండలం కుల్లూరులో ఓ ఇంట్లో జరిగిన చోరీ కేసులో నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఈ వివరాలను రాపూరు సిఐ సుబ్ర హ్మణ్యం కలువాయిలో విలేకర్ల సమావేశం నిర్వహించి వెల్లడించారు. కుల్లూరులో ఎస్ సి కాలనీలో నివాసముంటున్న పెంచలయ్య ఇంట్లో చోరీ జరిగింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఎస్ఐ అయ్యప్ప నేతృత్వంలో సిబ్బంది దర్యాప్తు ప్రారంభించి నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి 10 సవర్ల బంగారం స్వాధీనం చేసుకున్నారు. వారిని ఆత్మకూరు కోర్టులో హాజరుపరిచారు.

అంబేద్కర్ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : అంబేద్కర్ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడమే లక్ష్యంగా జన్ భాగిదారి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున రూ. 404 కోట్లతో నిర్మించిన 125 అడుగుల బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరిం చనున్న నేపథ్యంలో రాష్ట్రమంతా పండగ వాతా వరణం లో అంబేద్కర్ కు ఘన నివాళులర్పించేలా జన్ బాగీదారి పేరుతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, తాసిల్దార్ వీర వసంతరావు, ఎంపీడీవో నగేష్ కుమారి పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :అంబేద్కర్ లక్ష్య సాధన దిశగా రాష్ట్ర అడుగులు వేస్తోందని వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. విజయవాడ నడిబొడ్డున రూ. 404 కోట్లతో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఇస్కపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపిపి స్వర్ణలత పాల్గొన్నారు. శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ జన్ భగీరది కార్యక్రమంతో రాష్ట్రమంతా పండగ వాతావరణం ఏర్పడిందన్నారు. అంబేద్కర్ విగ్రహానికి శంకరయ్య గౌడ్, స్వర్ణలత, జెడ్పిటిసి శేషమ్మ, ఎంపీటీసీ రాయపు శీనయ్య, ఎంబేటీ సంధ్యారాణి, తదితరులు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో సోమవారం జన్ భగీరథ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సౌత్ ఆములూరులోని ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం షేక్. అహ్మద్ బాషా ఆధ్వ ర్యంలో జన్ భగీరధి కార్యక్రమం నిర్వహించారు.



పొదలకూరులో..

వలేటివారిపాలెం :మండలంలోని పోకూరులో అంబేద్కర్ విగ్రహం ఎదుట జెడ్పిటిసి ఇంటూరు భారతి అధ్యక్షతన జన్‌భాగిదారి కార్యక్రమం నిర్వహించారు. జడ్పిటిసి ఇంటూరు భారతి అధ్యక్షతన ఇక్కడ జరిగిన కార్యక్మమంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు.గ్రామ సచి వాలయం ఎదుట ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఎంపిపి మౌనిక, ఎంపిడిఓ పరిటాల వీర స్వామి, అగ్రికల్చర్ అధికారి అనుముల వెంకటేశ్వర్లు, పంచా యతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కందుకూరు : ఈనెల 19న విజయవాడలోని స్వరాజ్ మైదానంలో 125 అడుగుల బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ , స్మృతివనము ప్రారభించనున్నారు.ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న "జన్ భగీదారీ" కార్యాక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని అన్ని బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సచివాలయాల్లోనే అంబేద్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించి ప్రతిజ్ఞ చేవారు. జిల్లా పరిషత్ బాలికల స్కూల్ సెంటరులోని డా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద సబ్ కలెక్టర్ విద్యాధరి పూలమాల వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, డిఎల్.డిఓ పద్మజ ఉన్నారు.కొండికందుకూరు గ్రామ సచివాలయంలో సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అధ్యక్షతన జన్ భాగీదారి కార్యక్రమం నిర్వహిం చారు. గ్రామ సచివాలయంలో సంతకాల సేకరణ మరియు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిం చారు.పంచాయతీ కార్యదర్శులు రాంబాబు, స్వప్న ఉన్నారు.

టిఆర్‌అర్ కాలేజిలో : జన భగీదరి కార్యక్రమం స్థానిక టిఆర్ఆర్ కళాశాలలో జరిగింది.విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరావు పూలమా ల వేసి నివాళి అర్పించారు.

ఉలవపాడు : ఉలవపాడులోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పలువురు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిడిఓ ఎన్ విజయ మాట్లాడుతూ మాట్లాడారు. అనంతరం విద్యార్థుల చేత మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు, రమణయ్య ప్రతిజ్ఞ చేయించారు. తహశీల్దార్ ఆర్. బ్రహ్మయ్య, సర్పంచి నాగలక్ష్మి, ఉలవపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శులు బి. విజయమ్మ, అజయ్ బాబు, శ్రీకాంత్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాల సింగారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నన్నం పోతురాజు, వైస్ ఎంపిపి సయ్యద్ ఫజల్, రమణయ్య ఉన్నారు.

గుడ్లూరు : మండలంలోని 16 సచివాలయ కేంద్రాల్లో స్థానిక ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యరకమాల్లో సచివాలయం ఉద్యోగులలు పాల్గొన్నారు.

పలుచోట్ల ఎస్మా జిఒ పత్రాలు దగ్ధం

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలపై తెచ్చిన ఎస్మా జిఒను సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు దగ్ధం చేశారు. స్థానిక సి డిపిఒ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన హామీలు అమలుపరచి అంగన్‌వాడీలకు అండగా నిలవాలన్నారు. బలవంతపు అరెస్టులు ఎస్మా జిఒలు చేపట్టే సమ్మెను ఆపలేవని హెచ్చరించారు. ఇప్పటికైనా సిఎం అంగన్‌వాడీ సమస్యలను గుర్తించి వారికి రూ.26వేల వేతనం చెల్లించి సుప్రీంకోర్టు జిఒ ప్రకారం గ్రాడ్యుటీ అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, వాండ్ బేగం, రమాదేవి, తదితర అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ 28వ రోజు సోమవారం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఎస్మా చట్టాన్ని అంగన్‌వాడీలపై విధించడం దుర్మార్గమని అంగన్‌వాడీలు పేర్కొన్నారు. ఈ మేరకు చట్టం జిఒలను రద్దు చేసి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఎస్మా చట్టం జిఒ నెంబర్2 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం పెంచే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, సుబ్బమ్మ, భాగ్యమ్మ, తదితర అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


ఎస్మా జిఒ పత్రాలను తగులబెడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : న్యాయబద్ధంగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని జిల్లా రైతుసంఘం అధ్యక్షులు పి.శ్రీరాములు పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద 28వ రోజు సోమవారం అంగన్‌వాడీలు "ఎస్మా అస్త్రం" జిఒ నెంబర్2 పత్రాలను దగ్ధం చేశారు. అంగన్‌వాడీలకు సంఘీభావం తెలుపుతూ ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు, ఉపాధ్యక్షులు చండ్ర రాజగోపాల్ పాల్గొన్నారు. అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు. జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్ల నాయకులు శారదమ్మ, గీతాదేవి, మస్తానమ్మ, స్వర్ణమ్మ, సుగుణమ్మ తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్‌వాడీల రాష్ట్రవ్యాప్త సమ్మెలో 28వ రోజు సోమవారం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పొర్లుదండాలు పెడుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మమ్మ, ... ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా తమకు న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు. ఈ అంగన్‌వాడీ ఆందోళన శిబిరం వద్దకు మాజీ ఎంఇఒ కన్నయ్య, జన విజ్ఞాన వేదిక నాయకులు హరినారాయణరెడ్డి, వచ్చి వారి మద్దతును తెలియజేశారు. సిఐటియు, వ్యకాసం నాయకులు పి. పెంచలయ్య, మాల్యాద్రి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు: స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట 28వ రోజు సోమవారం సమ్మెలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్మా చట్టం జిఒలను దగ్ధం చేస్తూ అంగన్‌వాడీలు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ ప్రధాన డిమాండ్లను ఒప్పుకోకపోగా, తమపై ఎస్మా చట్టాన్ని ప్రవేశపెట్టడం దుర్మార్గ చర్య అని ఇలాంటి తాటాకుచప్పుళ్లకు తాము భయపడబోమని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్ షేక్ రజియా హెచ్చరించారు. తమకు ఎలాంటి సమాధానం చెప్పకుండా ఇలాంటి భయభ్రాంతులకు గురి చేసే ప్రభుత్వం సాధించేదేమీ లేదన్నారు. కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు మట్టె హరినారాయణ, ఎలక్ట్రిసిటీ సిఐటియు అధ్యక్షులు రవణయ్య, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా చట్టం అమలుచేస్తానని చెప్పడం దారుణమని, వరికుంటపాడు జనసేన మండల అధ్యక్షులు రసూల్‌పఠాన్ తీవ్రంగా ఖండించారు. అంగన్‌వాడీ టీచర్స్‌కు ప్రభుత్వం న్యాయం చేయాలని జనసేన సైనికులు కోరారు.


రోశన్న స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రోశన్నకు నివాళులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : సిపిఎం సీనియర్ నేత చంద్రగిరి రోశయ్య 18వ వర్ధంతి సందర్భంగా సోమవారం జొన్నవాడ సెంటర్‌లోని ఆయన స్థూపం వద్ద నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రోశయ్య కుల వివక్షత వ్యతిరేకంగా పోరాటం చేశారని, తదనంతరం ఆయన పార్టీకి వచ్చారని తెలిపారు. ఆయన పేదప్రజల పక్షాన అనేక పోరాటాలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన కృషి వల్ల పట్టణంలో కూరగాయల మార్కెట్, షాదీమంజిల్ నిర్మాణం జరిగినట్లు తెలిపారు. అదేవిధంగా కాలువ కట్టపై శివాలయం స్థలంలో పోరాటం చేసి పేదలకు సుమారు 500 కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇప్పించారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, ఆవాజ్ నాయకులు షేక్ జానీ బాషా, సిఐటియు నాయకులు చల్లకొలుసు మల్లికార్జున, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రికార్డులు మార్చొద్దని వినతి



ప్రజాశక్తి-జలదంకి : జలదంకి గ్రామ సర్వేనెంబర్ 1114/3 లో విస్తీర్ణం య.1.36 సెంట్లు భూమిని 30-03-2013న కొంగాల వద్దయ్య భార్య వెంకమ్మ, వారి కుమార్తె, కుమారుల వద్ద నుంచి రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 1524/2016 ప్రకారం కొనుగోలు చేశానని ఆ భూమిని తన పేరు మీద వన్‌బి, అడంగల్ వచ్చి ఉన్నాయని వీటిని జిల్లా కలెక్టర్ ఆఫీసులో మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని, రికార్డులను అలాగే ఉంచాలంటూ పూనూరు వెంకట పద్మావతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ భరత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల వద్ద తన బాధను వ్యక్తం చేశారు. ఈ పొలాన్ని తాము సాగు చేసుకుంటున్నామని అయితే 2016వ సంవత్సరంలో మద్దూరుపాడు గ్రామస్తులైన చీమర్తి వెంకట్రావు అనువారు పొలాన్ని వదిలిపెట్టి వెళ్లాలంటూ బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. ఈ విషయంపై కావలి సివిల్ జడ్జి కోర్టులో ప్రకారం దావా వేసి ఉన్నామన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు కూడా తానే సాగు చేసుకుంటున్నానని, కోర్టు తీర్పు వచ్చేంత వరకు తన పేరుపై ఉన్న వన్ బి, అడంగల్‌ను మార్చవద్దంటూ పూనూరు వెంకట పద్మావతి రెవెన్యూ అధికారులను కోరారు.

పింఛన్ల పెంపు చారిత్రాత్మకం

ప్రజాశక్తి-కోవూరు : భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.3 వేలు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని డిఎల్‌డిఎ డైరెక్టర్ దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడు 3వ సచివాలయ పరిధిలో ఆదివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టి ప్రజల ముంగిటకే 33 పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ అహ్మద్ బాషా, జలజీవన్ మిషన్ డైరెక్టర్ రాధాకృష్ణ, రాధయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగశాలలో ట్రైనీ కలెక్టర్



ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని శాంతినగర్లోని కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన ప్రయోగశాలలో చేపడుతున్న పలు పరీక్షలను సోమవారం ట్రైనీ కలెక్టర్ సంజన సింహ నిశిత పరిశీలించారు. కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పాడి రైతులకు, పశువులకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా చేసి, ఈ సందర్భంగా అధికారులు ఆమెకు వివరించారు. ఇవే పరీక్షలను బయట ప్రయోగశాలలో చేయించ కోవాలంటే రైతు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ ప్రయోగశాలలో రైతులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అధికారులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రయోగశాలలో చేపడుతున్న వివిధ రకాల పరీక్షలను నిశితంగా పరిశీలించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు, డిఎల్డిఎ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డాక్టర్ యశోద, వీఏఏ సజ్జాద్, ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఊహించని అభివృద్ధి

ప్రజాశక్తి-కోవూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చివేశారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొనియాడారు.కోవూరులోని పడిపాల రామచారమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో సోమవారం జిల్లా పరిషత్ ద్వారా వచ్చిన విజయదీపికలను 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఎంపీడీఓ శ్రీహరి మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ మూర్తి జూన్‌లో రిటైర్ అవుతున్నారన్నారు. ఆఖరి నెల జీతం ఈ పాఠశాల అభివృద్ధికి అందించడం చర్యలు తీసుకోవడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, ఈఓపీఆర్డీ నాగార్జున, కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



ప్రజాశక్తి-మర్రిపాడు : విద్యావేత్త, సంఘసంస్కర్త షేక్ ఫాతిమా జయంతిని పురస్కరించుకొని మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను ఎంపిడిఓ నాగమణి ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా ఫాతిమా షేక్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. మండల ఆవాజ్ కమిటీ ఉపాధ్యక్షులు రహమతుల్లా మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండాలని ఉద్దేశంతో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేతో పాటూ ఫాతిమా షేక్ కలిసి ఆడ పిల్లలకు చదువులు కావాలని పోరాటం చేశారని వారి పోరాటాల ఫలితమే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ మండల కార్యదర్శి సయ్యద్ గౌస్ బాషా, ఆవాజ్ కమిటీ సభ్యులు షరూన్ రమేష్, కాలేషా, రామయ్య, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి దేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

షబ్బీర్‌కు 'కాకర్ల' ఆర్థికసాయం



ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని దాసరపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ షబ్బీర్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక టిడిపి నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ తెలుపగా వెంటనే స్పందించిన ఆయన ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం ట్రస్ట్ ప్రతినిధులతో సోమవారం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మాజీ సర్పంచ్ సయ్యద్ జమృత్ బేగం, మాజీ ఎంపిటిసి సయ్యద్ కాలేషా, టిడిపి నాయకులు సయ్యద్ హసన్, సయ్యద్ అజ్మల్, సయ్యద్ సుహేల్ ట్రస్ట్ సభ్యులు ఆల్లా యాదవ్, హరీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : హైకోర్టు సీనియర్ న్యాయవాది ముప్పల వెంకట నారాయణ జ్ఞాపకార్థం ప్రతినెలా పేద ప్రజలకు ఆహార పొట్లాలు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానికంగా వివిధ ప్రాంతాలలో ఉంటున్న యాచకులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఎం.ఎ. నారాయణ సతీమణి హైకోర్టు న్యాయవాది ముప్పల సత్యవతి, కుమారుడు హైకోర్టు న్యాయవాది ముప్పల రవీంద్ర, ఇతర కుటుంబ సభ్యుల ధాతృత్వంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, వారి కుటుంబ అభిమాని, సామాజిక కార్యకర్త కుంతురు శ్రీనివాసులు తెలిపారు. అమ్మ ఆదరణ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు నున్న మురళి, కార్యదర్శి ఎస్. బాబూరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దేవరపల్లి సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అందుకు అనుగుణంగా విద్యార్థులు విద్యను అభ్యసించాలని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతలక్ష్మి అధ్యక్షతన జగనన్న ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు ప్రాధాన్యతనిస్తున్నారని, నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత మన ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ వెంకటరమణమ్మ, ఎంఇఒ నజీర్ బాషా, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లికార్జున, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముళ్లపొదల్లోకి దూసుకెళ్లిన ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి-ఉదయగిరి : అదుపుతప్పి ముళ్లపొదల్లోకి ఆర్‌టిసి బస్సు దూసుకెళ్లిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ఉదయగిరి డిపోకు చెందిన బస్సు ఉదయగిరి నుంచి విజయవాడకు వెళుతూ మార్గం మధ్యలో దాసరపల్లి సమీపంలో బస్సు అదుపుతప్పి ముళ్లపొదల్లోకి దూసుకు వెళ్లింది. బస్సులో నలుగురు ప్రయాణికులు మాత్రమే ప్రయాణిస్తున్నారు. క్షతగాత్రులను ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ప్రజాదీవెన యాత్రలో 'బొల్లినేని'కి బ్రహ్మరథం



ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలో సోమవారం నిర్వహించిన ప్రజా దీవెన యాత్రలో ఆ ప్రాంత మహిళలు మంగళ హారతులతో బొల్లినేనికి బ్రహ్మరథం పట్టారు. బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ముందుగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోవు ఎన్నికలలో టిడిపిని గెలిపిస్తే నిరుద్యోగ సమస్యతో పాటు, డ్రెయినేజీ, ఇంటింటికి కొళాయి కనెక్షన్ తాగునీరు వంటి సమస్యలు పరిష్కరిస్తానని ఆ ప్రాంత ప్రజలకు హామీనిచ్చారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బటన్ నొక్కడం తప్ప ప్రజల సమస్యలను నీరుగార్చిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ టిడిపిని బలపర్చి 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి చెంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, బొజ్జ నరసింహులు, సంధాని, నరసింహులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి మండల వైఎస్ఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో 99శాతం హామీలను వైసిపి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.3వేలు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం మేకపాటి కుటుంబంతోనే సాధ్యమని, 40 సంవత్సరాలుగా మేకపాటి కుటుంబం ఉదయగిరి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సింగయ్య, తహశీల్దారు రమణారావు, మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కు మదన్మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ దామెర్ల దేవదాసు, జెడ్‌పిటిసి శివలీలమ్మ, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా రైతువిభాగ జనరల్ సెక్రెటరీ రావి ప్రసాద్ నాయుడు, జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, మండల రైతు అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి, సర్పంచులు బోడి మల్ల కృష్ణారెడ్డి, ఇండ్ల సుధాకర్ ఎంపిటిసి వాసుపల్లి లీలావతి, నాయకులు వల్లంరెడ్డి నర్సారెడ్డి, పసుపులేటి ప్రసాదు, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, ఇఒపిఆర్‌డి కె రామకృష్ణారెడ్డి, సచివాలయం సిబ్బంది, తదితరులున్నారు.

కార్యనిర్వహణ కార్యదర్శిగా శాంతికుమారి

ప్రజాశక్తి-ఉదయగిరి



టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా శాంతి కుమారిని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు నియమించారు. ఈ మేరకు వారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ పదవి అప్పగించడంపై సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామని 2024లో నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ కార్మికుల భిక్షాటన



భిక్షాటన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-కావలి రూరల్

మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో 14 రోజు సోమవారం మున్సిపల్ కార్మికులు పట్టణంలో భిక్షాటన చేసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేయడం ఏ మేరకు న్యాయమని ప్రశ్నించారు. తమకు వచ్చే తక్కువ జీతాలతో ఇంటి అద్దెలు, పెరిగిన ధరలతో, వచ్చే జీతాలు చాలక అప్పులు చేసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పర్మినెంట్ హామీ ఇప్పటివరకు అమలు చేయలేదని పనికి తగిన జీతాలు కూడా ఇవ్వడం లేదన్నారు. పని భారం మాత్రం ప్రభుత్వం తమపై పెంచిందని, డిమాండ్లను పరిష్కరించకుండా ఉన్నందుకే సమ్మె చేస్తున్నామని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి మాకిచ్చిన పర్మినెంట్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి. పెంచలయ్య, పోలయ్య, యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేష్, ఆనందరావు, బాబు, మహిళ నాయకులు జ్యోతి, రాజేశ్వరి, అనిత, నారాయణమ్మ, సుకన్య, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెతో దుర్గంధంలో ఎపి : జనసేన

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు తమసమస్యలు పరిష్కరించాలని సమ్మెలో ఉన్న, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి చెత్త అక్కడే పేరుకొని పోవడం వల్ల, దుర్గంధం వెదజల్లు తుందని, కంపు రాష్ట్రంగా తయారైందని జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. ఎపి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ జబ్బుల రాష్ట్రంలో మిగిలిపోతుందని అప్పుడు రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరని తెలిపారు. చిరు ఉద్యోగులైన అంగన్‌వాడీలు, హెల్పర్స్ 28 రోజులుగా మీరు వాగ్దానం చేసిన న్యాయమైన కోరికలను తీర్చండి ప్రభు అని సమ్మె చేస్తుంటే, వారిపై ఎస్మా చట్టం(జిఒ)తీసుకుని రావడం అన్యాయ మన్నారు. వారి ఇరువురి సమస్యలను తీర్చకపోతే రాబోయే ప్రభుత్వం జనసేన అని వారి సమస్యలు పరిష్కరించి తీరుతామన్నారు.

పలుచోట్ల సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని వెంగళరావు నగర్ నలంద ఈ టెక్నో పాఠశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల ఆవరణములో పొంగళ్లు పెట్టి, విద్యార్థులకు భోగిపళ్లు పోసి ఉపాధ్యాయులు దీవించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫరిదా బేగం మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేశారు. సంక్రాంతి అంటేనే పల్లెటూర్లు గుర్తుకు వస్తాయన్నారు. పిల్లలు, పెద్దలు, బంధువుల రాకతో సందడి వాతావరణం నెలకొంటుందన్నారు. సంక్రాంతికి ప్రతి ఇంట్లో పిండి వంటలు చేసుకుని తమ ఆత్మీయులకు పంచుతారన్నారు. గ్రామాల్లో కోలాటాలు, గొబ్బియలు, హరిదాసు గీతాలు, గంగిరెద్దులలాంటి జానపద కళారూపాలు కనిపిస్తాయన్నారు. ఈ పండుగను మూడు రోజులు ఆనందంగా జరుపుకుంటారన్నారు. అనంతరం జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చైర్మన్ మజహర్, డైరెక్టర్లు వసీం, పహీం, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్‌పల్లి లెర్నింగ్ ట్రీ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లెర్నింగ్ ట్రీ పాఠశాల కరస్పాండెంట్ శైలజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పిల్లలు సాంప్రదాయ వేషధారణలతో వచ్చి సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను సోమవారం ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో అలరించారు. విద్యార్థులు, హరిదాసు, గంగిరెద్దు వేషధారణలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు పండరి భజన, కోలాటం వేశారు. అనంతరం భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. దాంతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

జిల్లాలోని పాడి రైతులు పశు సంవర్ధక శాఖ అందిస్తున్న వినూత్న పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చాశ్వరుడు అన్నారు. కోవూరులోని శాంతినగర్ లో ఉన్న పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో సోమవారం ఆయన పలు రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పశువులకు ఈ నెల 2 నుంచి 31వ తేదీ వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నామన్నారు. పాడి రైతులు ఈ మంచి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గత నెలలో కూడా పీపీఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇప్పటివరకు 14.84 లక్షల మేకలకు, గొర్రెలకు టీకాలు వేశామన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పెయ్యదూడల ఉత్పత్తి పథకాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవా లన్నారు.కార్యక్రమంలో డీఎల్డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కష్ణమౌర్య, వీఏఏ సజ్జాద్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళులు



ప్రజాశక్తి-ఉదయగిరి : సామాజిక సంస్కరణలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల వారి ఆశాజ్యోతిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ తెలిపారు. సోమవారం ఆయన జన్‌భగ్‌ధారి కార్యక్రమంలో భాగంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమరావతిలో 19వ తేదీన అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ చేపడుతున్న నేపథ్యంలో ప్రజలను భాగస్వాములను చేసే జన్‌భగ్‌ధారి పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నిరంతరం పోరాట యోధుడు అంబేద్కర్ అని ఆయన ప్రవేశపెట్టిన పథకాలే నేడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల వారిపై చూపుతున్న వివక్షను రూపుమాపేందుకు ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. 19న జరిగే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, తహశీల్దార్ సానా శ్రీనివాస్ రెడ్డి, ఎంఇఒ తోట శ్రీనివాసులు, ఇఒపిఆర్‌డి మల్లికార్జున, సచివాలయ సెక్రటరీ నరసయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ షర్ఫుద్దీన్, కన్వీనర్ ఓబుల్ రెడ్డి, నాయకులు మట్ల లక్ష్మయ్య, గౌస్ మొహిద్దీన్, శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : విజయవాడలో 19వ తేదీన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆవిష్కరిస్తున్న సందర్భంగా జన్ భాగీ ధారీ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నాగమణి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ నిర్లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తూ ఎస్‌సి ఎస్‌టి బిసిలకు 50శాతం పదవులు కేటాయించి సముచిత గౌరవం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు అన్నారు. కార్యక్రమంలో భీమవరం సొసైటీ చైర్మెన్ సోమల మాధవరెడ్డి, మండల వైసిపి బూత్ మేనేజర్ గోపాల్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ సెక్రటరీ షేక్ మౌలాలి, జిల్లా రైతు విభాగం సెక్రటరీ రవీంద్రబాబు, సేవాదల్ విభాగం సెక్రటరీ నారాయణ స్వామి, ఎంపిడిఒ, ఎన్‌ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో "డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సామాజిక కార్యక్రమం" పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యాల్ హయ్యూమ్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ గోవిందయ్య విచ్చేసి, అలనాటి సమాజంలో ఉన్న అంటరానితనం, కులవివక్షత, జాతివిభేదాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో భారత రాజ్యాంగ పీఠికను విడమర్చి పలికిస్తూ దాని భావాలను తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్ని గెలిచిన సీనియర్ జూనియర్ సబ్ జూనియర్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంతకుమారి, బి.శర్వాణి, జీవశాస్త్ర బోధకులు కె.యస్.అంజాద్ అలి, భౌతికశాస్త్ర బోధకులు ఐ.శ్రీనివాసులు ఎన్‌సిసి కేర్ టేకర్ టి.కొండారెడ్డి, ఎ.శ్రీలక్ష్మీ, ఆంగ్లబోధకులు షేక్.సాబిరాబేగమ్, సుబ్బయ్య, ఏసురత్నం, మహబూబ్, మస్తాన్, హేమలత, సఫియ, అనురాధ, జయప్రకాష్, కనకలక్ష్మి, మేరీ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమాదేవి అరుణ, మృధుల, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఈ నెల 19వ తేదీన విజయవాడలో సామాజిక న్యాయ ప్రతీకగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ, జన్ భాగీధరీ కార్యక్రమంలో భాగంగా సోమవారం కోవూరు వైసీపీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా బడుగు బలహీన వర్గాలు అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో ముందుకు సాగుతున్నారన్నారు. 125 అడుగుల విగ్రహాన్ని ఈ నెల 15 తేదీ ఆవిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, రాధాకష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, శ్రీలత, తహశీల్దార్ పద్మజ, ఎంపీడీఓ శ్రీహరి, పెద్ద సంఖ్యలో అధికారులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : భారత రాజ్యాంగ రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించిన యోధుడు, భారత రాజ్యాంగ రూపశిల్పి గొప్ప ప్రతిభ కనపరచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడలోని స్వరాజ్ మైదానంలో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను పురస్కరించుకొని సోమవారం అన్ని గ్రామ సచివాలయాలలో, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించారు. కరటంపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమములో కరటంపాడు సర్పంచ్ పునుగుంట రేవతి, ఎంపిడిఒ పి.ఐజాక్ ప్రవీణ్, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. బండారుపల్లి గ్రామంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి కె.శ్రీనివాస రావు వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొనారు. ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూలమాల వేసి ఆయన సేవలు కొనియాడారు.

ప్రజాశక్తి-కొడవలూరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కషి చేస్తున్నారని డిఎన్ఎ చైర్మన్ వీరి చలపతిరావు స్పష్టం చేశారు. జన భగీధరీ కార్యక్రమంలో భాగంగా నార్త్ రాజుపాలెం లోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించి రాజ్యాంగం పట్ల గౌరవం కలిగి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని అంబేద్కర్ సూచించారన్నారు. ఎంపిడిఒ పి.సుబ్రహ్మణ్యం, ఎంపిపి జి జ్యోతి, సర్పంచ్ బి.సుప్రియ, పి మధుసూదన్ రెడ్డి, ఎన్ మాణిక్యరావు, జి.జనార్ధన్ రెడ్డి, నారపరెడ్డి, పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి : విజయవాడ స్వరాజ్ మైదానంలో 19వ తేదీన 125అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అంబేద్కర్ వారోత్సవాలను సోమవారం కావలిలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఏరియా హాస్పిటల్ ఎదుట ట్రంక్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి, ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు, వైసిపి నాయకులతో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్, పట్టణంలోని అన్ని సచివాలయాల ఉద్యోగులు, అధికారులు, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కనుపర్తి రాజశేఖర్, కుందుర్తి శ్రీనివాసులు, కామయ్య, వేముల చిన్నకేశవులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ :ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆయా క్రీడలకు సంబంధించిన కిట్లను అందించారు. అదేవిధంగా జన్ బగిదరీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నెల్లూరు రూరల్ ఎంపీపీ కార్యాలయంలో సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. యువతీ యువకుల్లో దాగున్న క్రీడ ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రతిష్టాత్మకంగా పోటీలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. క్రీడలను ప్రోత్సహించేందుకు, గ్రామీణ క్రీడాకారులకు తోడ్పాటు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సమర్థవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

పేర్నాటి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: నెల్లూరు నగరంలోని ప్రధాన ఏసీ కూరగాయల మార్కెట్లో ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి సోమవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మార్కెట్లోని దుకాణాల సముదాయాలను చైర్మన్ పేర్నటి సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా మార్కెట్ పరిశుభ్రతను చైర్మన్ పరిశీలించారు. మార్కెట్లో నిబంధనలకు విరుద్ధంగా పార్క్ చేసి ఉన్న వాహనాలను అక్కడి నుంచి తొలగించాలని సిబ్బందిని చైర్మన్ పేర్నాటి ఆదేశించారు. అడ్డదిడ్డంగా ఉన్న దుకాణాలను వరుస క్రమంలో ఏర్పాటు చేశారు.

ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు

ప్రజాశక్తి-నెల్లూరుఅర్బన్::నారాయణపురం(దక్షిణవి ఒట్ట) పాఠశాలలో గ్రామప్రజల భాగస్వామ్యంతో డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆధ్వర్యంలో "జన్ భగీదారి"కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా మాట్లాడు తూ జనవరి-19వ తేదీ విజయవాడ లోని స్వరాజ్ మైదానం లో125 అడుగుల "భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ "విగ్రహం ఆవిష్కరణ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, గ్రామప్రజలతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. గెలుపొందిన విద్యార్థులకు అతిథులచే బహుమతులను అందించారు.కార్యక్రమంలో టీచర్ టి.కల్పన, ఎం.గోవర్ధన్, అట్ల బాలమస్తాన్, వి.వెంకయ్య, ప్రసాద్, పొదుపు సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని జనవరి 19న విజయవాడలోని స్వరాజ్య మైదానంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జన్‌భగ్‌ధారి కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అధికారులు జన్ భాగీదారి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 19న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, విద్యార్థుల తో కలిసి రాజ్యాంగ ప్రవేశ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమణమ్మ, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ గోపి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎంఇఒలు జానకిరామ్, మల్లయ్య, వైద్యాధికారి శ్రీనివాసులు రెడ్డి, దళిత నాయకులు కృష్ణ, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు టిడిపి అండ..

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

వ్యాపారాస్తులు బాగుంటేనే...ప్రభుత్వాలు బాగుంటాయని...అప్పుడే అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బాగా జరుగుతాయని వారికి అండగా టిడిపి ఉంటుందని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరం 44,46,47 డివిజన్లలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డితో కలిసి సోమవారం ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ .. ఈ డివిజన్లలో వ్యాపారస్తులు ఎక్కువగా ఉన్నారన్నారు. ఈ సారి ఖచ్చితంగా మీకే ఓటు వేస్తామని ఘంటా పదంగా చెబుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉంటూ...ఎవరి పనులు చేసుకునే ప్రశాంతమైన వాతావరణాన్నే వ్యాపారస్తులు కోరుకుంటారన్నారు. వ్యాపారాలు బాగా ఉండి...వారి ఆదాయాలు బాగా పెరిగితేనే... పరిపాలకులు రాష్ట్రాన్ని పరిపాలించగలరని...లేకపోతే సక్రమంగా పరిపాలించలేరన్నారు. వ్యాపారాస్తుల ద్వారా జీఎస్టీ, ఇన్‌కమ్ ట్యాక్స్ లు వస్తేనే...రాష్ట్రాన్ని అభివద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... చిన్నబజారు, పెద్ద బజారు.. కాదు...ఎక్కడకెళ్లినా..ఈ సారి మీరే సార్ అన్న పథం ఒక్కటే వినిపిస్తుందన్నారు. నెల్లూరు నగరాన్ని 90 శాతం అభివద్ధి చేసింది నారాయణేనన్న విషయం ప్రజలందరికి తెలుసునన్నారు. అధికారంలోకి రాగానే...పెండింగ్ పనులను పూర్తి చేయడంతోపాటు... నెల్లూరు నగరాన్ని మరో చెన్నయ్ సిటీగా అభివద్ధి చేస్తారన్న నమ్మకం ప్రజల్లో ఉందని చెప్పారు. గత ఎన్నికల్లో దొంగ ఓట్లతో నువ్వు గెలిచావని...లేకపోతే నారాయణే గెలిచేవారని ఎమ్మెల్యే అనిల్ పై సెటైర్లు వేశారు. అందుకనే ఈ సారి దొంగ ఓట్లపై టీడీపీ పోరాటం చేస్తుందన్నారు. చిన్న కార్యకర్తను కూడా రూ. 10 లక్షలతో కొంటున్నావని ఆరోపించారు. 2024లో నిన్ను చెన్నైకి పంపడం ఖాయమన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు , గుడి ఏడుకొండలు, మహేంద్ర , మణి,దశరథ రామిరె, సత్య నాగేశ్వరరావు, గణేష్, జ రెహమాన్, రాజా,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

'ఉపాధి' పనులు కల్పించాలని వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు ఆరికట్టాలని, కరువు సహాయక చర్యలు చేపట్టి ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో సోమవారం కావలి డిఎఒకు వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఎపి వ్యకాసం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. గ్రామీణ పేదలకు పనులు కల్పించే ఉపాధి హామీ పథకానికి భారీగా కొతలు విధించడం కేంద్ర బడ్జెట్‌లో క్రమంగా ఉపాధీ నిధులు తగ్గిస్తూ వస్తుందని ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడం ద్వారా దేశంలో గ్రామీణ ప్రజలకు భద్రత కల్పించడమే కేంద్ర ప్రభుత్వం కొత్తకొత్త నిబంధనలు ఉపాధి కూలీలకు పెట్టడం వల్ల గుదిబండగా తయారయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నికి రావాల్సిన నిధులు సక్రమంగా రాకపోవడంతో ఉపాధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో అరకొరగా మొదలు పెట్టినందున వలసలు తీవ్రమయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మండలల్లో 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలని, పని ప్రదేశంలో పని చేస్తూ ప్రమాదశాత్తు మరణిస్తే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, అన్ని వర్గాల చిన్న, సన్నకారు రైతులకు హార్టీకల్చర్ ఏర్పాటుకు నిధులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఉదయగిరి నియోజక వర్గ కార్యదర్శి జ్యోతి ఆనందరావు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కలిగిరి:జగనన్నపాలనాలోనే మునుపేన్నడు లేనివిధంగా విద్యా వ్యవస్థ బలోపేతమైందని ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. స్థానిక మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్ ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. కార్యక్రమంలో పాలూరు పాలూరు మాల్యాద్రి రెడ్డి, కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల కేంద్రమైన ఎఎస్‌పేటలోని ఠాగూర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కె.దొరసామిరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ సంక్రాంతి వేడుకలలో విద్యార్థులందరూ సాంప్రదాయ వస్త్రాలు ధరించి పాఠశాలకు విచ్చేశారు.

అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శం

ప్రజాశక్తి-బిట్రగుంట : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అందరికీ ఆదర్శమని తహశీల్దార్ హేమంత్ బాబు పేర్కొన్నారు. జన్‌భగీరథి ఉత్సవాల్లో భాగంగా సోమవారం బోగోలు కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ విగ్రహానికి బోగోలు పంచాయతీ సర్పంచ్ పి.అనిత, తహశీల్దార్ హేమంత్ కుమార్, ఎంపిడిఒ వెంకట సుబ్బారావు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

గాయ పడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని చుంచులూరు వద్ద నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై పది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజుపాలెం గ్రామానికి చెందిన సుబ్బ రాయుడు (40)అలియాస్ భగవంతు తిరుపతి గాయపడ్డారు. ఆయనను మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు.

నోట్‌బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి-కావలి: వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థసం రక్షణలో ఉన్న పిల్లలకు, నిరుపేదలకు కావలి గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న అతిథి హోటల్ నిర్వహులు అర్వపల్లి.నాగరాజ - సుజన దంపతుల కుమార్తె అర్వపల్లి.సులేఖ్యా పుట్టినరోజు సందర్భంగా సోమవారం దుప్పట్లు, నోట్‌బుక్స్ వితరణ చేశారు. ముఖ్య అతిథిగా బివి రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, దాతలు అర్వపల్లి.నాగరాజ -సుజన దంపతులు, వారి కుమార్తె అర్వపల్లి.సులేఖ్యా పాల్గొని పేదలకు దుప్పట్లు, విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు.

పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-కలిగిరి : జగనన్న పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని తండ్రిని మించిన తనయుడుగా పేరు తెచ్చుకున్నాడని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కలిగిరిలో సోమవారం రూ.3వేలు పెంచిన పెన్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మాల్యాద్రి రెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, ములక శ్రీనివాసులరెడ్డి, బొర్రా మస్తాన్ రెడ్డి, చేరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ రాగి దివ్య, పాలూరు కొండారెడ్డి, శేషారెడ్డి, ఎం.రాధాకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

జనసేన ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:నెల్లూరు నగరంలో సోమవారం జనసేన జెండా రెపరెపలాడింది. ఏ వీధి చూసినా .. ఏ ప్రాంతం చూసినా జనసేన జెండాలే కనిపించాయి. నెల్లూరు నగరంలో ఒకేసారి 28 డివిజన్లలో ఆయా డివిజన్ ఇన్‌ఛార్జుల ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని 3,14, 54,తదితర వార్డుల్లో జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్. ఆలియా,నాయకులు సుల్తాన్, అజయ్,శ్రీకాంత్, డివిజన్ ఇన్ చార్జులు, తదితరులు పాల్గొన్నారు.

నారాయణను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సిటీ ఇన్‌ఛార్జ్ పొంగూరు నారాయణని మర్యాద పూర్వకంగా జనసేన పార్టీ గునుకుల ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ తో కలిశారు. కాపు సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షుడు బెల్లపు సుధా మాదవ్ కమిటీ సభ్యులు.కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ హరిరామ జోగయ్య సూచనలతో మిగిలిన కులాలని కలుపుకొని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఎవరు అభ్యర్థులుగా ప్రకటించినా వారిని గెలిపించుకునే విదంగా పనిచేస్తామని తెలిపారు.కార్యక్రమంలో గునుకుల కిషోర్‌తో సుధామాదవ్, కొణిదల సందీప్, సాయి, భక్తవత్సలం,సర్వేపల్లి శరత్, నూతన సుధీర్ పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:వైసిపి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ పేదల ఆశలు నెరవేరుస్తుందని కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఇందుకూరుపేటలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఆయన రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం కొత్తూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు టాబ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు రూ.3వేలు పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో మావులూరు శ్రీనివాసులరెడ్డి, గొల్లపల్లి విజయ్ కుమార్, గునుపాటి సురేష్ రెడ్డి, జయలక్ష్మి, శ్రీనివాసులు రెడ్డి, తహశీల్దార్ సుబ్బయ్య, మమత పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-కావలి:పట్టణంలోని మినీ స్టేడియంలో 10వ తేదీన ఉమ్మడి నెల్లూరు జిల్లా బాలుర, బాలికల జూనియర్ కబడ్డీ జట్లు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్, అధ్యక్షులు గద్దె వెంకటేశ్వర్లు, కార్యదర్శి వాయిల శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి రామిశెట్టి కృష్ణమూర్తిలు తెలిపారు. 10వ తేదీ సాయంత్రం 3గంటలకు ఎంపికలు జరుగుతాయన్నారు. వివరాలకు 9440503548, 9298950860 నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

జగనన్నకు చెబుదాం..

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని తహశీల్దార్ నాగరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీదారులు పలు రకాల సమస్యలపై తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. స్పందించిన ఆయన అర్జీలను వెంటనే ఆయా శాఖలకు పంపి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం జన్‌భగీరథ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంఇఒ రామారావు, వరప్రసాద్, చైతన్య, సురేష్, వలంటీర్లు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి కళాశాలలో వేడుకలు

ప్రజాశక్తి-కావలి:కావలి పాతఊరు శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో యానివర్సరీ "డే" కార్యక్రమానికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తదుపరి విద్యార్థులకు ఎంఎల్ఎ చేతులమీదుగా సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో యానివర్సరీ "డే" కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు ఎంతో సంతోషదాయంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాలేజ్ కరస్పాండెంట్ మాధవ రెడ్డి, గోపి కన్నన్, డాక్టర్ఆనంద్ బాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, మహేంద్ర యాదవ్, కుందుర్తి శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, కనపర్తి రాజా, మాల్యాద్రి, టీచర్ కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.